ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 31 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 11 మే 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## పీఓకేను ఏ శక్తి లాక్కోలేదు

### ప్రతీ అంగుళం భారత్‌కే చెందుతుంది

**జార్ఖండ్ ఎన్నికల ర్యాలీలో అమిత్ షా**

న్యూఢిల్లీ,మే10(ఆర్ఎన్ఎ): పాకిస్తాన్ ఆక్రమిక కాశ్మీర్ (పీఓకే) గురించి ప్రతిపక్ష నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై కేంద్ర హెూం మంత్రి ఫైర్ అయ్యారు. పీఓకేలోని ప్రతీ అంగుళం భారత్‌కే చెందుతుందని, దానిని ఏ శక్తి లాక్కోలేదని ఆయన శుక్రవారం అన్నారు. "పాకిస్తాన్ వద్ద అణుబాంబు ఉందని, దానిని గౌవరించాలని కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ చెబుతున్నారు, కొద్ది రోజుల క్రితం ఇండియా కూటమి నాయకుడు ఫరూఖ్ అబ్దుల్లా మాట్లాడుతూ.. పాకిస్తాన్‌లో అణుబాంబు ఉందని, పీఓకే గురించి మాట్లాడవద్దని అన్నారు." ఈ వ్యాఖ్యలపై అమిత్ షా మాట్లాడుతూ.. నేను ఇండియా కూటమి నేతలు, కాంగ్రెస్ నేతలకు పీఓకే భారత్‌కి చెందినదని చెప్పాలని అనుకుంటున్నానని అన్నారు. పీఓకేని భారత్‌కి చెందినదని, ఏ శక్తి దాన్ని లాక్కోలేదని శుక్రవారం జార్ఖండ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా అన్నారు.

## గూఢచర్యానికి పాల్పడుతోంది



### కెనడాలో భారత్ జోక్యం చేసుకుంటుంది
### భారత్‌పై కెనడా తీవ్ర ఆరోపణలు

న్యూఢిల్లీ, మే 10 (ప్రభాత ఉదయం): ఖలిస్తాన్ మద్దతుదారులకు, ఇండియా వ్యతిరేకులకు మద్దతుగా వ్యవహరిస్తోంది కెనడాలోని జస్టిన్ ట్రూడో ప్రభుత్వం. ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత ఈ హత్యలో భారత ప్రభుత్వ ఏజెంట్ ప్రమేయం ఉందని కెనడా పీఎం ట్రూడో ఆరోపించడంతో ఒక్కసారిగా భారత్, కెనడాల మధ్య దౌత్యపోరు మొదలైంది.అయితే, ఆయన వ్యాఖ్యల్ని భారత్ తీవ్రంగా తిరస్కరించింది. రాజకీయ ప్రేరేపిత, అసంబద్ధ వ్యాఖ్యలుగా కొట్టిపారేసింది. కెనడా తీవ్రవాదులకు స్థావరంగా మారిందని మండిపడింది. ఇదిలా ఉంటే మరోసారి కెనడా భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేసింది. కెనడాలో భారత్ జోక్యం చేసుకుంటుందని, గూఢచర్యానికి పాల్పడుతోందని ఆరోపించింది. కెడడియన్ గూఢచార సంస్థ కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ ఈ వారం విడుదల చేసిన 2023 పబ్లిక్ రిపోర్ట్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. కెనడాతో పాటు ఇతర పాశ్చాత్య ..మిగతా 2లో

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఊరట

### లిక్కర్ స్కామ్ కేసులో సుప్రీం బెయిల్

**జూన్ 1వరకు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు**

**జూన్ 2న తిరిగి లొంగిపోవాలని సూచన**

**ఇదే కేసులో కవితకు దక్కని బెయిల్ ఊరట**

**కేసును 24కు వాయిదా వేసిన ఢిల్లీ హైకోర్టు**



న్యూఢిల్లీ, మే 10 (ప్రభాత ఉదయం): లిక్కర్ స్కాం కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కు సుప్రీమ్ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది జూన్ 1వరకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. దీంతో సార్వత్రిక ఎన్నికల వేళ కేజ్రీవాల్‌కు ఊరట లభించిందని చెప్పాలి. అయితే కవితకు మాత్రం బెయిల్ దక్కలేదు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు కూడా కేజ్రీవాల్‌కు అనుమతిస్తూ సుప్రీమ్ కోర్టు నిర్ణయం తీసుకుంది. గతంలో రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ ను కొట్టివేయగా కేజ్రీవాల్ సుప్రీమ్ కోర్టును ఆశ్రయించారు. పిటిషన్ పై విచారణ ..మిగతా 2లో

# తెలంగాణకు ఉజ్వల భవిష్యత్ ఇస్తాం

- దేశం కోసం బిజెపి గెలవాల్సిందే
- పౌరస్మృతి, 370 వ్యతిరేకులు ఎగిరిపోవాల్సిందే
- పటిష్ట భారత్ నిర్మాణమే మా లక్ష్యం
- గత పదేళ్లుగా అనేక రంగాల్లో విజయం సాధించాం
- సనాతన సంస్కృతికి వారసత్వానికి భారత్ నిలయం
- కాంగ్రెస్ హయాంలో బాంబుల మోతలు వినిపించేవి
- వాటిని లేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగేలా చేసాం
- కాంగ్రెస్‌కు ఫారిన్ లెన్స్‌తో చూడడడమే అలవాటు
- ఎల్బీ స్టేడియంలో ఫినిషింగ్ టచ్ ఇచ్చిన ప్రధాని మోడీ



హైదరాబాద్, మే 10 (ప్రభాత ఉదయం): నాలుగోవ విడత పార్లమెంట్ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. ప్రధాని మోదీ తెలంగాణ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఎల్బీ స్టేడియం సభలో పాల్గొన్న మోదీ.. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఫినిషింగ్ టచ్ ఇచ్చారు. ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పడొక లెక్క.. అన్నట్లు ప్రధాని మోదీ ప్రసంగం అడుగడుగునా ఉర్రూతలు ఊగిస్తూ సాగింది. ప్రధాని విషయాన్ని స్పష్టంగా ప్రజలకు వివరిస్తుంటే, జనం నుంచి అంతే స్థాయిలో రియాక్షన్ రావడంతో, ఎల్బీ స్టేడియం మొత్తం మోదీ నినాదాలతో మార్మోగింది. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో 10 నుంచి 12 సీట్లు గెలవాలన్నదే టార్గెట్‌గా కమలనాథులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. అందుకే అగ్రనేతలు తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలను కలిపి ఎల్బీ స్టేడియంలో బీజేపీ నేతలు భారీ బహిరంగ సభ నిర్వహించారు. అయితే.. చివరి సభలో మోదీ, తీవ్రస్థాయిలో విపక్షాలపై విరుచుకుపడ్డారు. జూన్ 4 తర్వాత ఉమ్మడి పౌరస్మృతి వ్యతిరేకులు, ఆర్టిక్ 370 రద్దు వద్దన్న వ్యక్తులు పారిపోక తప్పదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. దేశంలోని 140 కోట్ల మంది కాషాయ పార్టీని గెలిపించాలని సంకల్పం తీసుకున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. జూన్ 4 తర్వాత భారత విరోధులు పారిపోక ..మిగతా 2లో



## కేసీఆర్ ధనదాహానికి పాలమూరు-రంగారెడ్డి బలి

- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పాలమూరు నిర్లక్ష్యం
- పదేళ్లు అధికారంలో ఉన్నా పనులు చేపట్టని ప్రభుత్వం
- మోడీ వస్తే రాజ్యాంగం రద్దు..రిజర్వేషన్లు ఔట్
- పాలమూరు ప్రచారంలో రేవంత్ రెడ్డి విమర్శలు

మహబూబ్‌నగర్, మే 10 (ప్రభాత ఉదయం): పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు నిర్లక్ష్యానికి గురైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు కేసీఆర్ ధన దాహానికి బలైందన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 4వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు సిద్ధమైందన్నారు. కొంత కాలంగా పెండింగ్‌లో కృష్ణా, వికారాబాద్ రైల్వే లైన్ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. పాలమూరు జిల్లా అభివృద్ధిని అడ్డుకునేందుకు ఈ ప్రాంత నేతలు కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇక్కడి నేతలు ఢిల్లీ సుల్తానులకు బానిసలై పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా, పాలమూరుకు రైలు రాకను అడ్డుకుంటున్నారని అన్నారు. పాలమూరు అభివృద్ధికి కృషి చేస్తుంటే కొందరు ఇంటి దొంగలే కాంగ్రెస్ ను అడ్డుకునేందుకు బొడ్డున కత్తి పెట్టుకుని తిరుగుతున్నారని అన్నారు. ప్రధాని మోదీ ..మిగతా 2లో



## బీజేపీ ఎజెండాలో పేదలు లేరు

### పెద్దపెద్ద గద్దలే వారి జాబితాలో ఉన్నారు

**చేనేతపైనా జీఎస్టీ వేసి చంపారు.. చేనేతలను ఆదుకున్న ఘనత మాదే**

**సిరిసిల్ల కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్**

రాజన్న సిరిసిల్ల, మే 10 (ప్రభాత ఉదయం): బీజేపీ ఎజెండాలో పేదలు లేరు కానీ పెద్ద పెద్ద గద్దలు ఉన్నారని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు చేసిందేమీ లేదని కేసీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా.. దేవుని పేరు కూడా ఉండాలని వేములవాడ రాజన్న పేరును సిరిసిల్ల జిల్లాకు పెట్టుకున్నాం. లోక్‌సభ ఎన్నికల్లో మూడు పార్టీలు రంగంలో ఉన్నాయి. ఏ పార్టీలు ఏం చేశాయో మీకు అందరికీ బాగా తెలుసు. నిన్న ఈ వేములవాడకు ప్రధాని మోదీ వచ్చారు. ఆయన పక్కనే బండి సంజయ్ ఉన్నాడు. దేశం కోసం ధర్మం కోసం అని మాట్లాడే ప్రధాని మోదీ, హిందూ హిందూ అని మాట్లాడే బండి సంజయ్ వేములవాడకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. వేములవాడ దేవస్థానాన్ని బాగు చేస్తామని చెప్పారా..? అది కూడా లేదు. ఇరుకుగా ప్లేస్ ఉందని చెప్పి నేను అక్కడొచ్చి 35 ఎకరాలు ఇప్పించి అభివృద్ధి చేసే ప్రయత్నం చేశాను. బండి సంజయ్ రూపాయి అడగలేదు.. మోదీ ఇవ్వలేదు అని ..మిగతా 2లో

### మాకు తెలంగాణ ప్రజల
## సర్టిఫికెట్ కావాలి

### సత్తా లేక పిరికిపందల్లా బీజేపీ పై తప్పుడు ప్రచారం

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శ**



హైదరాబాద్, మే 10 (ప్రభాత ఉదయం): : దుర్మార్గమైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు చెరో వైపు సత్తా లేక పిరికిపందాల్ల బీజేపీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. ప్రజలు నవ్వుకుంటున్నారని, రేవంత్, రాహుల్, కెసిఆర్ ల సర్టిఫికెట్ బీజేపీ కి అవసరం లేదన్నారు కిషన్ రెడ్డి. మాకు తెలంగాణ ప్రజల సర్టిఫికెట్ కావాలని, మోడీ లేని భారతాన్ని చూడలేమన్నారు. ఎవరు బాధపడ్డ తెలంగాణ అభివృద్ధి కి కమిట్ మెంట్ తో పనిచేస్తామన్నారు. గాడిద గుడ్డు ను నెత్తిన పెట్టుకొని తిరుగుతున్నాడు రేవంత్ రెడ్డి కి సిగ్గుండాలని, 9 లక్షల కోట్లకు పైగా తెలంగాణ కోసం కేంద్రం ఖర్చు చేసిందన్నారు కిషన్ రెడ్డి. మిడిమిడి జ్ఞానం తో రేవంత్ రెడ్డీ ఆరోపణలు చేస్తున్నారని, కాంగ్రెస్ తెలంగాణ ను సర్వనాశనం చేస్తుంది. ఆ పార్టీ అవినీతికి పాల్పడుతోందని ఆయన వ్యాఖ్యానించారు. హైకమాండ్ ఆదేశాలతో 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో ప్రజలను కలిశామన్నారు. కాంగ్రెస్‌కు విమర్శించడానికి ఏమీలేకనే దుష్ప్రచారాలు చేస్తోందని ఆయన మండిపడ్డారు. రిజర్వేషన్ల అంశంపైనా కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు చేసిందని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాటలను ఏ ఒక్కరూ సీరియస్‌గా తీసుకోవడం లేదన్నారు. రిజర్వేషన్ల అంశంపై డైరెక్ట్ చేసిన రాహుల్ గాంధీ సినిమా ఫ్లాప్ అయిందన్నారు. కాంగ్రెస్.. సెకండ్, థర్డ్ ప్లేస్ వస్తుందని భావించి.. రేవంత్ రిజర్వేషన్ల అంశాన్ని ప్రచారం చేస్తున్నారన్నారు.



### నేటితో ముగియనున్న
## ఎన్నికల ప్రచారం

### తుది అంకానికి చేరుకున్న ఎన్నికల రణం

**కాంగ్రెస్, బిజెపి అగ్రనేతల రాకతో వేడెక్కిన వాతావరణం**

**ఓవైపు ప్రధాని మోడీ..మరోవైపు మల్లికార్జున ఖర్గేల ప్రచారం**

హైదరాబాద్, మే 10 (ప్రభాత ఉదయం): లోక్ సభ ఎన్నికల ప్రచార పర్వం తుది అంకానికి చేరింది. శనివారం సాయంత్రం ఐదు గంటలతో ప్రచారానికి తెరపడనుంది. ఈ క్రమంలో అన్ని పార్టీలు ప్రచారంలో జోరు పెంచాయి. జాతీయ స్థాయి అగ్రనేతలకు తెలంగాణ కేరాఫ్ గా మారింది. శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రధాని మోదీ నారాయణపేట, హైదరాబాద్ బహిరంగ సభల్లో మాట్లాడారు. మల్లికార్జున ఖర్గే భువనగిరిలో భాగంగా నకిరేకల్‌లో నిర్వహించే సభలో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ ..మిగతా 2లో

# తెలంగాణకు ఉజ్వల భవిష్యత్ ఇస్తాం

మొదటి పేజీ తరువాయి...



తప్పదని హెచ్చరించారు. మధ్య తరగతి ప్రజల కలలను భారతీయ జనతా పార్టీ సర్కార్ నెరవేరుస్తోందన్నారు. గత పదేళ్లలో ఎన్నో సమస్యలకు ఎన్డీయే సర్కార్ పరిష్కారం చూపిందని మోదీ అన్నారు. డిజిటల్ రంగంలో, స్టార్టప్ సంస్థల్లో నేడు భారత్ సూపర్ పవర్ వంటి అనేక అంశాల్లో సాధించిన విజయాలే మోదీ ట్రాక్ రికార్డ్ అన్నారు. అయితే, దేశాన్ని లూటీ చేయడం, వారసత్వ రాజకీయాలు చేయడంలో దేశాన్ని విభజించి పాలించాలనేది కాంగ్రెస్ పార్టీ కుట్ర అని మోదీ విమర్శించారు. తెలంగాణకు ఉజ్వల భవిష్యత్ ఇచ్చేందుకు భాజపా కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం వద్దని తెలంగాణ ప్రజలు నిర్ణయించు కున్నారని, భాజపాను గెలిపించుకోవాలని కృత నిశ్చయంతో ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో నగరంలో ఎన్నోచోట్ల బాంబు పేలుళ్లు జరిగాయి. వారి పాలనలో ఎక్కడికెళ్లాలన్నా భయపడాల్సి వచ్చేది. భారతీయుల పట్ల కాంగ్రెస్ నేతలు జాతి వివక్ష వ్యాఖ్యలు చేస్తున్నారు. కాంగ్రెస్ రాకుమారుడి గురువు మనల్ని ఆఫ్రికన్లు అని మాట్లాడారు. దేశాన్ని విభజించి పాలించాలనేది ఆ పార్టీ కుట్ర. శ్రీరామనవమి జరుపుకోవడం కూడా తప్పే అన్నట్లు మాట్లాడుతున్నారు. శ్రీరాముడిని పూజించడం దేశ ద్రోహమా?

'అహింసో పరమోధర్మో అనేది ఇండియా సిద్ధాంతం. వసుధైక కుటుంబం, బుద్ధం శరణం గచ్ఛామి.. ప్రజాసేవే భగవాన్ సేవ. నరుడే..నారాయణుడు అన్నదే భారత్ సిద్ధాంతం. వేల సంవత్సరాల సంస్కృతి రక్షణ భారత్ అసలైన సిద్ధాంతం అన్నారు. గత ప్రభుత్వం హైదరాబాద్ ముక్తి దివస్‌ను నిర్వహించలేదు. భాజపా ప్రభుత్వం సెప్టెంబర్ 17ని అధికారికంగా నిర్వహించింది. మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడద నేది భాజపా సిద్ధాంతం. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు వచ్చినప్పటి నుంచి ఆర్ఆర్ ట్యాక్స్ మొదలైంది. కేంద్రం ఇచ్చిన నిధులను ఏటీఎంగా మార్చుకున్నారు. తాజాగా ఇక్కడ ఆర్ఆర్ఆర్ ట్యాక్స్ కూడా మొదలైంది. మూడో ఆర్ అంటే.. రజాకార్ ట్యాక్స్. తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని కాంగ్రెస్ అంటోంది. రాష్ట్రానికి 4 వందేభారత్ రైళ్లు ఇచ్చిందెవరు? తొలి ఎయిమ్స్ ఇచ్చిందెవరు? ఫెర్టిలైజర్స్ పరిశ్రమ ఇచ్చిందెవరు? పసుపు బోర్డు ఇచ్చిందెవరు? గిరిజన విశ్వవిద్యాలయం ఇచ్చిందెవరు?' అని మోదీ ప్రశ్నించారు. ఎప్పుడూ ఫారిన్ లెన్స్‌తో భారతదేశాన్ని చూసే కాంగ్రెస్‌కు భారతదేశం అనే ఆలోచన లేదన్నారు. ఏది ఏమైనప్పటికీ?భారతదేశం ఆలోచన ఏంటో ఒక్కటిగా వివరించారు ప్రధాని నరేంద్ర మోదీ. సత్యమేవ జయతే భారతదేశం ఆలోచన.. అహింస అత్యున్నత మతం.

భారతదేశం ఆలోచన అంటే ఆచరః పర్మో ధర్మః. భారతదేశం ఆలోచన అంటే? అహింసో పరమ ధర్మం: ఐడియా ఆఫ్ ఇండియా అంటే ఏకం సత్ విప్రా, బహుధా వదంతి ఐడియా ఆఫ్ ఇండియా అంటే వసుధైక కుటుంబం. భారతదేశం ఆలోచన అంటే సర్వ పంత్ సమానత్వం ఐడియా ఆఫ్ ఇండియా అంటే అప్ దీపో భవ ఐడియా ఆఫ్ ఇండియా అంటే బుద్ధం శరణం గచ్ఛామి భారతదేశ ఆలోచన అంటే సర్వే భద్రాణి పశ్యన్తు, మా కశ్చిద్ దుఃఖ్ భాగ్ భవేత్ భారతదేశం ఆలోచన? దాతృత్వ సాతాన్ విభూతే: భారతదేశం ఆలోచన: మానవ సేవయే.. మానవ సేవ భారతదేశం ఆలోచన అంటే ఈశ్వర్: సర్వభూతానన్ ఐడియా ఆఫ్ ఇండియా అంటే అన్ని వెలుగుల మధ్య సమానత్వం. భారతదేశం ఆలోచన? దేవుడు గొప్పవాడు భారతదేశం ఆలోచన.. మనిషిలో నారాయణుడు, జీవిలో శివుడు! భారతదేశం ఆలోచన ? దేవి సర్వభూతేషు మాత్రి లాంటి సంస్థ. ఐడియా ఆఫ్ ఇండియా?మా విద్విషవహై. ఐడియా ఆఫ్ ఇండియా? మిచ్ఛామి దుక్కడం. భారతదేశం ఆలోచన.. లక్ష్మణుడికి తన బంగారు లంకపై ఆసక్తి ఉండేది. తల్లి జన్మస్థలం, స్వర్గం, స్వర్గం, పేదరికం, జనని జన్మ భూమిచ్చా.. స్వర్గాధపి, ధరియసి, అందుకే ఈ భూమి.. నాకు స్వర్గం కంటే ప్రియమైనది అంటూ రాముడు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ..ప్రధాని మోదీ ఎమోషనల్ ప్రసంగం చేశారు. అంతేకాదు, ఇవి శ్రీరాముడి మాటలు మాత్రమే కాదు, ఈ రోజు భారతదేశం ఈ ఆలోచన కేవలం నమ్మకాలకే పరిమితం కాలేదు. ఈ భారతదేశపు ఆలోచనే నేటి భారతదేశానికి గుర్తింపు అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ భారతదేశం ఆలోచన నేడు భారతదేశం వాయిస్ అన్నారు. మరి అందుకే ఈరోజు ఐడియా ఆఫ్ ఇండియా అంటే అంతర్జాతీయ యోగా దినోత్సవం. భారతదేశం ఆలోచన అంటే ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు. భారతదేశం ఆలోచన అంటే ప్రపంచానికి ఒక సూర్యుడు ఒక భూమి ఒక గ్రిడ్ ఆలోచన, ఐడియా ఆఫ్ ఇండియా అంటే చంద్రునిపై శివశక్తి పాయింట్, ఐడియా ఆఫ్ ఇండియా మదర్ ఆఫ్ డెమోక్రసీ, భారతదేశం ఆలోచన అంటే.. అందరికీ న్యాయం, ఎవరికీ శాంతి భద్రతలు, భారతదేశం ఆలోచనకు వ్యతిరేకంగా మనకు ఈ ప్రేరణ లభించిన శ్రీరాముని ఆరాధనను వద్దంటుంది.అంతేకాదు, అటు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్‌లాగే.. కాంగ్రెస్ కూడా తెలంగాణను లూటీ చేస్తోందన్నారు ప్రధాని మోదీ. కాంగ్రెస్ హామీలు మరిచి.. ఫేక్ వీడియోల దుకాణం తెరిచిందని విమర్శించారు. ఆర్ఆర్ ట్యాక్స్‌పై ఢిల్లీలో సైతం చర్చ జరుగుతుందన్నారు. వీటన్నింటికి సమాధానం చెప్పే సమయం దగ్గరకు వచ్చిందన్నారు. వారసత్వ రాజకీయాలే కాంగ్రెస్ ట్రాక్ రికార్డ్. గతంలో బాంబు పేలుళ్లు జరిగేవి.. ఇప్పుడు జరుగుతున్నాయా? అన్ని ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఢిల్లీలో బలమైన ప్రభుత్వం వచ్చే పేళ్లు ఆగిపోయాయి. కాంగ్రెస్‌కు ఓటు వేయడమంటే మళ్లీ పాత రోజులను ఆహ్వానించడమే అన్నారు. మీ సంపదను లాక్కునేవారు కావాలా? సంపదను పెంచేవారు కావాలా? తేల్చుకోవాలని మోదీ సూచించారు. ఈ సభా వేదికపై కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల రాజేందర్, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.



షాద్ నగర్ లో జరిగిన జన జాతర కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డిని భారీ గజమాలతో అబద్ధం కలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి వైపు దూసుకెళ్తుంది: వంశీచంద్ రెడ్డి

షాద్ నగర్,మే 10(ప్రభాత ఉదయం):సిఎం రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి వైపు దూసుకుపోతుందని మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గంలో నిర్వహించిన రోడ్ షో లో ఆయన మాట్లాడుతూ...రేవంత్ అన్న ముఖ్యమంత్రి అయ్యాక మహిళలందరూ బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నారు.యువకులకు మూడు నెలల్లోనే 32వేల ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి.పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు వస్తుందని అన్నారు.పేదలకు అందరికీ కూడా ఇవాళ రేవంతన్న పెద్దకొడుకయ్యి 10 లక్షల గుండె ధైర్యం ఆరోగ్య శ్రీ పథకాన్ని తెచ్చాడు అని అన్నాడు.కేటీఆర్ నరేంద్ర మోడీ సిలిండర్ రేటుని రూ.400 నుంచి 1200 చేస్తే రేవంతన్న నా ఆడబిడ్డలు బాధపడొద్దు,కష్ట పడొద్దు అని రూ.1200 ఉన్న సిలిండర్ ని ఇవాళ రూ.500 కి ఇస్తున్నాడు అని అన్నారు.రాష్ట్రంలో ఉన్న కేసీఆర్, దేశంలో ఉన్న నరేంద్ర మోడీ పదేండ్లల్ల ఒక్క ఇళ్లు ఇయ్యకుంటే ఇయ్యాల రేవంతన్న ముఖ్యమంత్రి అయ్యి షాద్ నగర్ లో ఉన్న నిరుపెద్దలందరికిరూ.ఐదు లక్షలకి ఇందిరమ్మ ఇల్లు కట్టుకోనున్నారు అని,9వ తారీకు వరకు రైతు భరోసా పైసలు ఇస్తామని ఆరవ తారీఖు నాడు వేశాం అని,ఆగస్టు 15వ తారీకు వరకు రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయబోతున్నాడు అని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,జడ్పీటీసీలు విశాల,జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి తదితర కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎజెండాలో పేదలు లేరు

మొదటి పేజీ తరువాయి...

కేసీఆర్ మండిపడ్డారు. ఇది చేనేతలు ఎక్కువగా నివసించే ప్రాంతం. గతంలో చేనేతల ఆత్మహత్యలు జరిగితే కన్నీళ్లు పెట్టుకున్నా.. బాధపడ్డాను. అనేక స్కీమ్స్ తెచ్చి బతుకమ్మ చీరలు, స్కూల్ డ్రస్సులు, క్రిస్మస్, రంజాన్ కానుకలు ఆర్డర్లుగా ఇచ్చి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాం. రూ. 372 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇవ్వమని అడిగితే నిరోధ్‌లు, పాపడలు అమ్ముకోండని కాంగ్రెస్ నేతలు అంటే కోపం వచ్చి ఒక మాట అన్నాను. దాంతో నా మీద 48 గంటల నిషేధం పెట్టారు. చేనేత, పద్మశాలిలను అవమానించారని మాట్లాడితే నిషేధం పెట్టారు. దేశంలో తొలిసారి చేనేత మీద జీఎస్టీ వేసిన మొదటి ప్రధాని మోదీ. ఏ ప్రధాని కూడా చేనేతపై జీఎస్టీ విధించలేదు. కానీ మోదీ విధించారు. చేనేతలకు ఉన్న ఇన్సూరెన్స్‌తో పాటు అన్ని స్కీమ్స్ రద్దు చేశారు మోదీ. చేనేత కార్మికులంటే లెక్కనే లేదు. బీజేపీ ఎజెండాలో పేదలు, కార్మికులు, రైతులు, ఆటో రిక్షా కార్మికులు ఉండనే ఉండరు. పెద్ద పెద్ద గద్దల ఎజెండా ఉంటది. అదానీ అంబానీ లాంటి లక్షల కోట్ల శ్రీమంతులకు కార్పొరేట్ ట్యాక్సులు రద్దు చేస్తరు తప్ప పేదవాళ్లకు మంచి చేయలేదు అని కేసీఆర్ మండిపడ్డారు. 2014లో నేను ప్రధానిగా గెలిచిన తర్వాత 15 లక్షలు ఇస్తానని చెప్పాడు. 15 లక్షలు కాదు.. పదిహేను రూపాయాలు కూడా రాలేదు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ రాలేదు. అచ్చేదిన్ రాలేదు. బేటీ పడావో బేటి బచావో వచ్చిందా..? జన్ ధన్ ఖాతా ఏమైనా జరిగిందా?? డబ్బాలో రాళ్లు వేసి ఊపినట్టే కానీ ఏం జరగలేదు. ఎవరికి కూడా న్యాయం జరగలేదు. గొల్లకుర్మలకు గొర్రెలు ఇస్తుంటే అడ్డు పడ్డరు. మోదీ గెలిస్తే పెట్రోల్, డిజీల్ ధర 400 దాటుతది. మోసపోతే గోసపడుతాం.. జాగ్రత్త అని మనవి చేస్తున్నా అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రచారంలో వినోద్ కుమార్, కెటిఆర్ పాల్గొన్నారు.

## గూఢచర్యానికి పాల్పడుతోంది

మొదటి పేజీ తరువాయి...

దేశాల్లో విదేశీజోక్యంతో పాటు గూఢచర్యానికి భారత్, చైనా, రష్యా, ఇరాన్ పాల్పడుతున్నాయని నివేదిక వెల్లడించింది. ఈ దేశాలు తమ లక్ష్యాల కోసం, ఆసక్తుల కోసం విదేశీ జోక్యం చేసుకుంటున్నాయని ఆరోపించింది. సదరు గూఢచార సంస్థ చట్టం ప్రకారం, విదేశీ ప్రభావిత కార్యకలాపాలను కెనడా ప్రయోజనాలకు హానికరం, రహస్యంగా లేదా మోసపూరితంగా లేదా ఏదైనా వ్యక్తికి ముప్పు కలిగిస్తుందని అని నిర్వచించింది. కెనడా, భారత్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు క్షీణించిన తర్వాత కెనడాకు వ్యతిరేకంగా సైబర్ కార్యకలాపాలు నిర్వహించబడినట్లు గమనించామని, అయితే ఇందులో భారత ప్రభుత్వానికి ఎలాంటి పాత్ర లేదని స్పష్టం చేసింది. ఖలిస్తాన్ వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్‌ని కెనడాలోని సర్రే నగరంలో గుర్తుతెలియని వ్యక్తుల కాల్చి చంపారు. అయితే, ఈ హత్యలో ప్రమేయం ఉన్నట్లుగా ఆరోపిస్తూ ఇటీవల ముగ్గురు భారతీయులను కెనడా అధికారులు అరెస్ట్ చేశారు. అయితే, దీనికి సంబంధించి కెనడా అధికారులు తమతో ఎలాంటి సమాచారాన్ని పంచుకోలేదని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. మరోవైపు మరో ఖలిస్తాన్ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూను హత్య చేసేందుకు కుట్ర పన్నినట్లు అమెరికా ఆరోపిస్తోంది. అమెరికా ఎఫ్‌బీఐ భారత దేశ ప్రభుత్వ అధికారితో కలిసి నిఖిల్ గుప్తా అనే వ్యక్తి హత్యకు ప్లాన్ చేసినట్లు ఆరోపించింది. ప్రస్తుతం నిఖిల్ గుప్తాను ఎఫ్‌బీఐ ఆదేశాల మేరకు చెక్ రిపబ్లిక్ దేశంలో అరెస్ట్ చేశారు. అతడిని తమకు అప్పగించాలని చెక్ రిపబ్లిక్‌ని అమెరికా కోరుతోంది.

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఊరట

మొదటి పేజీ తరువాయి...

జరిపిన ధర్మాసనం శుక్రవారం బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. అయితే, జూన్ 2న మళ్ళీ కోర్టులో సరెండర్ కావాలని ఆదేశించింది. కాగా, కేజ్రీవాల్ జూన్ 5వరకు బెయిల్ ఇవ్వాలని కోరారు. కేజ్రీవాల్ అరెస్ట్ అయిన 50రోజుల తర్వాత బెయిల్ మంజూరైంది. దీంతో ఆప్ పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. సుప్రీమ్ నిర్ణయం పట్ల ఢిల్లీ మేయర్ హర్షం వ్యక్తం చేశారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ పై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు ఈడీకి నోటీసులు జారీ చేసింది. దీనిపై మే 24న సమగ్ర విచారణ జరుపుతామని వాయిదా వేసింది. సిబిఐ కేసులో కవిత ఢిల్లీ హైకోర్టులో బెయిల్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఇది మే 13న విచారణకు వచ్చే అవకాశం ఉంది. జ్యూడిషియల్ కస్టడీలో ఉన్న కవిత బెయిల్ కోసం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. కోర్టు బెయిల్ పిటిషన్లను తిరస్కరించడంతో కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను ఇవాళ ఢిల్లీ హైకోర్టు విచారించగా ఈడీకి నోటీసులు జారీ చేసింది. సమగ్ర విచారణ కోసంమే 24 కు వాయిదా వేసింది. మార్చి 15 న అరెస్టయిన కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు.

## కేసీఆర్ ధనదాహానికి పాలమూరు-రంగారెడ్డి బలి

మొదటి పేజీ తరువాయి...

మనమీద దండయాత్ర చేస్తున్నాడని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. మోదీ లక్ష్యం రాజ్యాంగం మార్చడం, రిజర్వేషన్లు రద్దు చేయడమే..బీజేపీకి ఓటువేస్తే ..రిజర్వేషన్లను రద్దు చేయాలని తీర్పు ఇచ్చినట్లే అన్నారు. బీజేపీ గెలిస్తే మతాల మధ్య చిచ్చు..మనుషుల మధ్య పంచాయతీ పెడ్తడు..బీజేపీ గెలిస్తే అభివృద్ధి ఎక్కడికక్కడ ఆగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతం ప్రశాంతంగా ఉంది.. అంతర్జాతీయ పెట్టుబడులు వస్తున్నాయి..ఈ ప్రాంతానికి పరిశ్రమలు వస్తున్నాయి. మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది..బీజేపీకి ఓటేస్తే పొద్దున లేస్తే పంచాయతీలే అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తరప్రదేశ్ లో బీజేపీ అధికారంలో ఉంది.. అక్కడ ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు.బీజేపీ ఉద్దండ నేతలు ఉత్తర ప్రదేశ్ నుంచి ఉన్నారు. మరి ఎందుకు పెట్టుబడులు రావడం లేదని ప్రశ్నించారు. బీజేపీ పెట్టే పంచాయతీలు, ఆ పార్టీ చిమ్ముతున్న విషయంతో ఉత్తరప్రదేశ్ సర్వ నాశనం అయిందన్నారు. దేశరాజధానికి దగ్గరగా ఉన్న నోయిడాలో బీజేపీ పంచాయతీలతో అభివృద్ధి లేదన్నారు. అదే పక్కన గురుగ్రామ్ కు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయన్నారు రేవంత్ రెడ్డి. ఇవాళ తెలంగాణకు కూడా మంచి అవకాశం ఉంది.. 2004 నుంచి 2014 మధ్య కాలంలో అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో హైదరాబాద్ కు ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ ఎయిర్ పోర్టు వచ్చింది.. ఐటీ పరిశ్రమలు వచ్చాయన్నారు. మెట్రో రైలు వచ్చింది.. కృష్ణా గోదావరి నీళ్లు వచ్చాయన్నారు. వేల కోట్ల పెట్టుబడులు, లక్షలాది మందికి ఉపాధి లభించిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉంది.. ఇవాళ తెలంగాణకు కూడా మంచి అవకాశం ఉంది..ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు నీళ్లిస్తామన్నారు. ఇక్కడ వంశీచంద్‌ను గెలిపించాలన్నారు.

## నేటితో ముగియనున్న ఎన్నికల ప్రచారం

మొదటి పేజీ తరువాయి...

గుల్బర్గా నుంచి నారాయణపేట చేరుకొని అక్కడ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు మద్దతుగా ప్రచారం చేసారు. గురువారం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ నర్సాపూర్, సరూర్ నగర్ సభల్లో పాల్గొన్న విషయం తెలిసందే. భువనగిరి సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. సరూర్ నగర్ సభ అనంతరం రాహుల్ గాంధీ సిటీ బస్సు ఎక్కి ఉచిత ప్రయాణంపై మహిళలతో ముచ్చటించి కొత్త జోష్ నింపారు. దాదాపు సగం స్థానాలకు ఇప్పటికే పోలింగ్ పూర్తవడంతో కాంగ్రెస్, బీజేపీ ప్రధానంగా తెలంగాణపై దృష్టి సారించాయి. మెజార్టీ సీట్లలో గెలుపే లక్ష్యంగా పార్టీ అగ్రనేతలు ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రల చేస్తూ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. సిద్దిపేటలో సభతో కేసీఆర్ బస్సు యాత్రలు ముగియనున్నాయి. కాంగ్రెస్ టార్గెట్ గా విమర్శలు చేస్తూనే బీజేపీపైనా అస్త్రాలు సంధిస్తున్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఆగస్టు 15 నాటికి రూ. 2లక్షల రుణమాఫీ హామీని అమలు చేస్తానని సీఎం చెబుతుండటంతో సాధ్యం కాదంటూ బీఆర్ఎస్ సవాళ్లు విసురుతోంది. రుణమాఫీపై అంశం ఒట్లు, సవాళ్ల దాకా వెళ్లింది. హరీశ్ రావ్ రాజీనామా చేస్తానంటూ అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లడం చర్చనీయాంశమైంది. సీఎం రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికల్లో 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. జనజాతర సభలకు హాజరవుతూ బీజేపీని లక్ష్యం చేసుకొని విమర్శలు చేస్తున్నారు. శుక్రవారం పాలమూరు సభలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఈ పదేండ్లలో ఇచ్చిందేమీ లేదని చెబుతున్నారు. గాడిద గుడ్డును ప్రతి సభలో ప్రదర్శిస్తూ.. బీజేపీ ఏమీ ఇవ్వలేదన్న మెస్సేజ్ ఇస్తున్నారు. లోక్ సభ ఎన్నికల క్యాంపెయిన్ అంతా రిజర్వేషన్ల రద్దు చుట్టే తిరుగుతోంది. బీజేపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తుందనే అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి తెరపైకి తెచ్చారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టారు. ఇది ఈ ఎన్నికల్లో జాతీయ స్థాయి ఎజెండాగా మారింది. అయోధ్య రామ మందిరం నినాదంతో క్యాంపెయిన్ కు బయల్దేరిన మోదీ, షా, నడ్డా, రాజ్ నాథ్.. రేవంత్ తెరపైకి తెచ్చిన రిజర్వేషన్ల రద్దు ఎజెండాతో తాము రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని వివరణ ఇచ్చుకునే పనిలో పడ్డారు. రాజ్యాంగాన్ని రద్దు చేయబోమని, తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు రిజర్వేషన్లు రద్దు కావని సాక్షాత్తూ ప్రధాని మోదీయే హామీ ఇస్తుండటం విశేషం. ఇదే తరుణంలో అమిత్? షా వీడియో మార్ఫింగ్ కేసు కూడా కలకలం రేపింది. రాహుల్ గాంధీ ఏకంగా భారత రాజ్యాంగం పుస్తకాన్నే సభల్లో ప్రదర్శిస్తూ.. అణగారిన వర్గాల గొంతు రాజ్యాంగం అని చెబుతూ దాని కాపాడుతామని భరోసా ఇస్తున్నారు. అధికారంలోకి రాగానే కులగణన చేపట్టి రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇస్తున్నారు. ఏది ఏమైనా రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్రలు పన్నుతున్నదంటూ రేవంత్ రెడ్డి తెరపైకి తెచ్చిన ఎజెండా ఇప్పుడు దేశ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. మొత్తంగా కాంగ్రెస్, బిజెపి నేతలు పోటాపోటీగా తెలంగాణపై దృష్టి కేంద్రీకరించారు. శనివారం ప్రియాం కూడా రానున్నట్లు సమాచారం.

## పాలమూరు ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం పనిచేయాలి: సీఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్‌లో చేరిన ధరూర్ జెడ్పీటిసి పద్మా వెంకటేశ్వర్ రెడ్డి



ధరూర్ జెడ్ పి టి సి పద్మ వెంకటేశ్వర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, చిత్రంలో జెడ్పి చైర్మన్ సరిత




పార్టీ కండువా కప్పి స్వాగతిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

గద్వాల ప్రతినిధి, మే 10(ప్రభాత ఉదయం)గద్వాల నియోజకవర్గంలో గులాబీ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. ధరూర్ జెడ్పీటిసి పద్మావెంకటేశ్వర్ రెడ్డి దంపతులతో పాటు నాయకులు బీఆర్ఎస్ పార్టీ వీడారు. శుక్రవారం మక్తల్ లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో గద్వాల్ జెడ్పీ చైర్ పర్సన్ సరిత ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ పద్మ వెంకటేశ్వర్ రెడ్డి చేరారు. ధరూర్ జెడ్పీటిసి తో పాటు బీఆర్ఎస్ నాయకులు కాపుల కుంట సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జాంపల్లి భరతసింహ్మారెడ్డి, పాగుంటా అశోక్ తదితరులకు సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గద్వాల నియోజకవర్గంలో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన పద్మావెంకటేశ్వర్ రెడ్డి 2014, 2019లో ధరూర్ మండలం జెడ్పీటిసిగా బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందారు. సొంత మండలంలో కాకుండా గద్వాల నియోజకవర్గంలో మంచి పట్టు ఉన్న జెడ్పీటిసి రాజకీయాలో రాణించి ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఏ పార్టీలో ఉన్న ఆయన వెంటా నడిచారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యే బండ్ల గెలుపులో ఉమ్మడి ధరూర్ మండలంలో క్రీయాశీలపాత్ర పోషించారు. కాని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అనుచరులుగా ముద్ర ఉండటంతో కొంతకాలం ఎమ్మెల్యే బండ్ల వారిని దూరంగా పెట్టారన్నా అరోపణలు ఉన్నాయి. గత 2018 డిసెంబర్ ఎన్నికలలో ఎమ్మెల్యే బండ్ల గెలుపులో ముఖ్య పాత్ర పోషించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీనీ వదిలి వెళ్ళుతున్నందుకు బాధగా ఉందన్నారు. ధరూర్ మండలంలో రెండు సార్లు జడ్పీటీసీ గా గెలిచి ప్రతి ఎన్నికల్లో గద్వాల ఎమ్మెల్యేకు అత్యధిక మెజారిటీ ఇచ్చినట్లు వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీలో మాకు ఎవరితో ఎలాంటి విభేదాలు లేవు కాని పార్టీలో తగిన ప్రాధాన్యత లభించకపోవడం మమ్మల్ని బాధించిందన్నారు. ఎన్నో సంవత్సరాలువా ఎమ్మెల్యే వెంటా ఉంటూ ప్రజలకు నిరంతరం సేవలు చేశామన్నారు. కానీ ఎమ్మెల్యే తమను గుర్తించలేదని అందుకే బీఆర్ఎస్‌కు రాజీనామా చేశామని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బంఫర్ మెజారిటీ అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ధరూర్ జెడ్పిటిసి పేర్కొన్నారు.

## శంషాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

200 మంది అనుచరులతో కాంగ్రెస్‌లో చేరిన ప్రముఖ వ్యాపారవేత్త శివ ముదిరాజ్





ఎంపీ రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన తీగల శివ ముదిరాజ్

శంషాబాద్. మే 10. (ప్రభాత ఉదయం) శంషాబాద్ లో బి ఆర్ ఎస్ పార్టీకి షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు కౌన్సిలర్లు మరికొంతమంది సీనియర్ నాయకులు పార్టీని వీడిన తరుణంలో ఆ పార్టీ నాయకులు కోలుకోక ముందే మరో షాక్ తగిలింది. హుడా కాలనీకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల శివ ముదిరాజ్ దాదాపు రెండు వందల మంది అనుచరులతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారికి రంజిత్ రెడ్డి స్వాగతం పలికారు. చేవెళ్ల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. స్వచ్ఛందంగా వచ్చి పార్టీలో చేరిన శివ ముదిరాజును ఆయన అభినందించారు. ఆయనతో పాటు సయ్యద్ బాబా. సిద్ధికి. రఫిక్. సాయికుమార్. మధు.తేజ. బాలరాజు. రాములు. గురప్ప. వినయ్. అనిల్ గౌడ్. ముజ్జు అమెరికా ఫరీద్.జహంగీర్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరేందర్ ముదిరాజ్, చెక్కల ఎల్లయ్య, సంజయ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ తదితరులతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ వైపు దేశ ప్రజల చూపు


నగరంలో జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ సభకు తరలిన బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్


మోడీ సభకు బయలుదేరిన బుద్వేల్ బిజెపి నాయకులు


మోడీ సభకు వెళ్లిన రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి నాయకులు, నాయకు రాళ్లు

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్
### మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుతున్న ప్రజలు
### బిజెపి ప్రచారానికి విశేష స్పందన
### మోడీ సభకు భారీగా తరలిన రాజేంద్రనగర్ సర్కిల్ బిజెపి నాయకులు

రాజేంద్రనగర్, మే10(ప్రభాత ఉదయం) దేశ ప్రజల చూపు బిజెపి వైపు అని బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వైస్ శ్రీధర్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఎల్బీ స్టేడియంలో జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ సభకు రాజేంద్రనగర్ సర్కిల్ బిజెపి నాయకులు భారీ సంఖ్యలో ధరలు వెళ్లారు. ఈ సందర్భంగా వై శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి కి 400 సీట్లు రావడం ఎం అన్నారు. తెలంగాణలో అత్యధిక స్థానాలు బిజెపి గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ సభకు బిజెపి రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ ఆధ్వర్యంలో బుద్వేల్ నుంచి నరేంద్ర మోడీ జనసభ బహిరంగ సభకు ఎల్బీ స్టేడియం కు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు కోరని సదానందం, రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్ సంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా మాజీ కార్యదర్శి గుంటి రాజ్ కుమార్ డివిజన్ కార్యదర్శి పి సురేందర్ యువ మోర్చా అధ్యక్షుడు రాపర్తి రాకేష్ గౌడ్, డివిజన్ గిరిజన మోర్చా అధ్యక్షుడు ప్రకాష్ నాయక్ ,రాఘవేంద్ర చారి, శత్రజ్ఞ, యాదయ్య, బెక్కం గోపాల్ ,శేఖర్ గౌడ్, బాలుగౌడ్ ,అక్షిత్ గౌడ్, సాయి యాదవ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియం లో జరగబోయే భారీ బహిరంగ సభ జనసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్రమోడీ సభకు రాజేంద్రనగర్ నుండి బస్సు లో బయలు దేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పవన్ రాజ్, తొండు పల్లి మల్లేష్, ఈ వేణుగోపాల్,ఎం భాస్కర్ యాదవ్, కె నర్సింహ, కె శశిధర్, కె. లక్ష్మి నారాయణ. అరుణ్. జంగయ్య. పెంటయ్య. రమాదేవి కవిత తదితరులు పాల్గొన్నారు . భారతీయ జనతా పార్టీ రాజేందర్ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు బహిరంగ సభకు పెద్ద ఎత్తులో ఎల్బీ స్టేడియంకి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ యువమోర్చా ఉపాధ్యక్షులు విజయ్ యాదవ్ శివశంకర్ భోజరెడ్డి , చంద్రశేఖర్ బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి డాక్టర్ రంజిత్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న కళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏ సదాలక్ష్మి, చిత్రంలో సర్కిల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు డి ఝాన్సీ

## డాక్టర్ రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

### మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏ సదాలక్ష్మి
### కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో విశేష స్పందన

రాజేంద్రనగర్, మే 10(ప్రభాత ఉదయం) చేవెళ్ల ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో ప్రజలు గెలిపిస్తారని పీసీసీ మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు ఏ సదాలక్ష్మి అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి, ఎర్ర బోడల లో సర్కిల్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు డి ఝాన్సీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సదా లక్ష్మి మాట్లాడుతూ... దేశం యావత్తు కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయని... ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు వెళ్లడంతో పాటు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు స్వేచ్ఛ ఉండాలని అందుకోసం ప్రజలు స్వేచ్ఛగా ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా విశేష స్పందన లభిస్తుందన్నారు. రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవటం ఖాయం అన్నారు.


రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థలోని పంట పొలాలను పరిశీలించి మాట్లాడుతున్న టి. ఆర్ శర్మ

## దేశ ప్రజలకు అన్నం పెడుతున్న రాజేంద్రనగర్‌లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ : డాక్టర్ టి ఆర్ శర్మ

బుద్వేల్, మే10(ప్రభాత ఉదయం): భారతదేశ ప్రజలకు అన్నం పెడుతున్న రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ ( ఐ ఐ ఆర్ ఆర్) చేస్తున్న కృషి ఎన్నటికీ మరిచిపోలేనిదని భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐ సీ ఏ ఆర్) క్రాప్ సైన్సెస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టి ఆర్ శర్మ అన్నారు. ఐ సి ఏ ఆర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్( సీడ్స్ ) డాక్టర్ డీకే యాదవ , ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ డాక్టర్ సి తారా సత్యవతి , ఐఐ ఆర్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ మీనాక్షి రామన్ సుందరంతోపాటు వారి శాస్త్రవేత్తలతో కలిసి ఐఐ ఆర్ ఆర్ పంట పొలాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ టి ఆర్ శర్మ మాట్లాడుతూ వరి ధాన్యాల ఉత్పత్తులు , నూతన వంగడాలు , వాటి వల్ల కలిగే ఉపయోగాల గురించి శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు . దేశంలోని వివిధ రాష్ట్రాలలో పండించే వరి ఉత్పత్తులకు కావలసిన నాణ్యమైన విత్తనాలు రాజేంద్రనగర్ లోని ఐఐఆర్ ఆర్ నుంచే ఎక్కువ శాతం సరఫరా అవుతుండడం సంతోషకరమన్నారు . ఐ ఐ ఆర్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ మీనాక్షి రామన్ సుందరంతోపాటు వారి శాస్త్రవేత్తలను ఆయన అభినందించారు.


వరి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు


హైదర్‌గూడలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం

### హైదర్గూడ లో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు

రాజేంద్రనగర్, మే10(ప్రభాత ఉదయం) చేవెళ్ల ఎంపీ బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం బి ఆర్ ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం అత్తాపూర్ డివిజన్ పరిధిలో లో గల హైదర్‌గూడ లో కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి, నరేందర్( చిన్న), రవీంద్ర గౌడ్ ,రావుల జంఘయ్య ,హరినాథ్, అజయ్ కుమార్, సదానంద్ ,తదితర నాయకులు ప్రచారం చేశారు.


కాలనీవాసులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

## ఓటర్లు చైతన్యంతో కదలండి పోలింగ్ శాతాన్ని పెంచండి

### ప్రభుత్వ ప్రచారకర్త సింగర్ శ్రావ్య

రాజేంద్రనగర్, మే10(ప్రభాత ఉదయం) ఓటర్లు చైతన్యంతో ముందుకు కదలి పోలింగ్ శాతాన్ని పెంచాలని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని అధికారులు స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు పిలుపునిచ్చారు. గుడ్ ఫ్రెండ్స్, లక్ష్మీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అత్తాపూర్ డివిజన్ లక్ష్మీ నగర్ పార్కులో ఓటర్ల చైతన్య కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరపున ఓటర్ ఐకాన్ గా వ్యవహరిస్తున్న, సింగర్ పాడుతా తీయగా ఫేమ్ శ్రావ్య ముఖ్యఅతిథిగా, నోడల్ ఆఫీసర్ బండ్లగూడ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర హాజరయ్యారు. పల్లెల్లో కంటే పట్టణాలలో, నగరాలలో పోలింగ్ శాతం మరీ తక్కువగా నమోదు అవుతున్నందుకు వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని నివారించడానికి పౌరులు చైతన్యంతో ముందుకు కదలి పోలింగ్ వదల లో తమ విలువైన ఓటు హక్కును వినియోగి కావాలని వారు పిలుపునిచ్చారు. ఓటర్లలో చైతన్యం తీసుకురావడానికి స్వచ్ఛంద సంస్థలు, అసోసియేషన్లు సహకారంతో విస్తృతంగా ఓటర్ల చైతన్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు శరత్ చంద్ర వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నవీన్, బాధ్యులు మహేందర్, ప్రొఫెసర్ కనకయ్య యోగా మాస్టర్ సుధాకర్, గుడ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ బాధ్యులు మేడం మధుసూదన్, సహదేవ రెడ్డి, కొంగల శ్రీనివాస్ ,హరినాథ్, సిరి పాల్ రెడ్డి , గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## టీ పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా దేశాల భూపాల్

బుద్వేల్, మే10(ప్రభాత ఉదయం) : తెలంగాణ రాష్ట్ర పీసీసీ లీగల్ సెల్ మానవ వనరుల అభివృద్ధి విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా రాజేంద్రనగర్ మాణిక్యమ్మ కాలనీకి చెందిన న్యాయవాది దేశాల భూపాల్ రెండవసారి ఏకగ్రీవంగా నియమితులైనారు. ఈ మేరకు ఆయనకు టీ పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేశాల భూపాల్ మాట్లాడుతూ, 1999 నుంచి న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నానన్నారు. 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తున్నట్లు తెలిపారు. తనకు టీ పీసీసీ లీగల్ సెల్, మానవ వనరుల విభాగం రాష్ట్ర కన్వీనర్ గా రెండవసారి అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా She's రాహుల్ గాంధీ , అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.


న్యాయవాది దేశాల భూపాల్


భవాని కాలనీలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న మాజీ ఏఎస్ఐ గోల్కొండ యాదయ్య

## కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోల్కొండ యాదయ్య
### ప్రచారంలో కాంగ్రెస్‌కు విశేష స్పందన


రాజేంద్రనగర్, మే10(ప్రభాత ఉదయం) పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో భారీ మెజార్టీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భవాని కాలనీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోల్కొండ యాదయ్య అన్నారు, శుక్రవారం సర్కిల్ పరిధిలోని భవాని కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం చేస్తూ హస్తం గుర్తు కు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ నెంబర్ 323 కు చెందిన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఎజాజ్ ,నరసింహ, మోహన్ , మహిళా సీనియర్ నాయకురాలు స్వాతి , సంగీత, జయ లు పాల్గొన్నారు .


రాజేంద్రనగర్ వెంకటేశ్వర కాలనిలో ప్రచారం చేస్తున్న పలుగు చెరువు మహేష్ , బొక్క ప్రభాకర్ రెడ్డి లు

## ప్రజల మనిషి రంజిత్ రెడ్డి

### పలుగుచెరువు మహేష్

బుద్వేల్, మే10(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ లో శుక్రవారం గడప గడప కు వెళ్లి కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఆరు గ్యారంటీ పథకాల అమలు చేసే ప్రభుత్వాన్ని దీవించాలన్నారు. హస్తం గుర్తుకు ఓటువేయాలని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి, రాజేంద్రనగర్ డివిజన్ ఎన్నికల కో ఆర్డినేటర్ పలుగుచెరువు మహేష్, లలిత్ వర్రీ, రాజేంద్రనగర్ విలేజ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ మూడుమల, ఉప్పర్ ఓల్లి బస్తీ ప్రెసిడెంట్ సాయి ముదిరాజ్, జాన్ పాల్, ఉమా మహేశ్వరి , నారాయణ ముదిరాజ్, మహేందర్, విశాల్, మహేష్, సురేష్ , సుభాష్ , అరుణ్, రాజు , సాయి కిరణ్ , కిషోర్, దానయ్య యాదవ్, రాపోలు సత్తయ్య , నాగరాజు, మహేష్, రెబల్ సాయి, రఫీక్ , ఉమర్ , జంగయ్య, అర్జున్, చేరుకుల రవి, శంకర్, నిఖిల్, మనోహర్, అమిత్, వేణు, జగదీష్, దీపక్, సందీప్, రజినీ, వంశి,మహేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.




## పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు గట్టి బందోబస్తు: ఏసీపీ టి శ్రీనివాస్

బుద్వేల్, మే10(ప్రభాత ఉదయం) : ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పోలింగ్ బూత్ ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాజేంద్రనగర్ ఏసిపి తుల శ్రీనివాస్ తెలిపారు. మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం ఇన్స్పెక్టర్ పి మధు ఆధ్వర్యంలో రూట్ మార్చ్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఏసీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు . పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి నిఘా , బందోబస్తుతో పాటు వీడియో చిత్రీకరణ చేస్తున్నామన్నారు. ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలన్నారు . శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు.

### అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో....

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ మెట్, సులేమాన్ నగర్ , ఎం ఎం పహడి ప్రాంతాలలో ఇన్స్ పెక్టర్ వెంకట్రామిరెడ్డి నేతృత్వంలో రూట్ మార్చ్ నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎవరైనా అల్లర్ల కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ ల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు.


చింతల్‌మెట్‌లో అత్తాపూర్ పోలీసుల రూట్ మార్చ్


మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో పోలీసుల రూట్ మార్చ్

# తెలంగాణను దోచుకున్న ముసలి నక్క కేసీఆర్

### సాధించిన తెలంగాణకు న్యాయం చేసేందుకే పోరాటం
### షాద్ నగర్ సంక్షేమం, అభివృద్ధి నా బాధ్యత
### రేవంతన్నకు తమ్ముళ్ళలా జోడు ఎడ్లలా పని చేస్తాం:షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్,మే 10తెలంగాణలో 10(ప్రభాత ఉదయం):ఏళ్లుగా అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడంతో పాటు,ప్రజలను దోచుకుతిన్న ముసలి నక్క కేసీఆర్ అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు.శుక్రవారం పట్టణ ముఖ్యకూడలిలో సీఎం రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... కష్టపడి సాధించుకున్న తెలంగాణకు న్యాయం చేసేందుకే ఈ పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో సంక్షేమం అభివృద్ధి తన బాధ్యతగా ఆయన చెప్పుకొచ్చారు.పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి అలైన్ మెంట్ మార్పు,పీజీ కళాశాల ఏర్పాటు,ఈఎస్ఐ వంటి అంశాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రాన్ని ఇస్తున్నట్లు తెలిపారు.పార్లమెంటు ఎన్నికల్లో వంశీ చంద్ రెడ్డికి ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.రేవంతన్న సారథ్యంలో తమ్ముళ్ళ వలె ఉంటూ జోడెడ్లలా పనిచేస్తామన్నారు.తెలంగాణ ఖజానా ను గుండుసున్నాగా మార్చిన ఘనత గత పాలకులదన్నారు. తెలంగానలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి విడతల వారిగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ పేదల ప్రభుత్వంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టాలని పిలుపు ఇచ్చారు.


ప్రజలకు నమస్కరిస్తున్న
పాలమూరు ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి



## కెసిఆర్ నాయకత్వంలోనే మైనార్టీలకు సంక్షేమం

### ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్

కూకట్‌పల్లి, మే 10 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు అనేక విధాలుగా కెసిఆర్ న్యాయం చేశాడని ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ అన్నారు. నియోజకవర్గం పరిధి అల్విన్ కాలనీ డివిజన్ లో గల మజిత్ ప్రాంగణమలో అరేకపూడి గాంధీ ఆదేశాలతో శుక్రవారం నమాజ్ అనంతరం మైనారిటీ సోదరులను కలిసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కసాని జ్ఞానేస్వర్ కారు గుర్తుకు ఓటువేసి గెల్పించమని మైనారిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు శర్ఫుద్దీన్ , కాసినాథ్ యాదవ్, శ్రీనివాస్ తో కలిసి జిల్లా గణేష్ కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వవర్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో మైనారిటీ సోదరులకు రంజాన్ తోపా , మజిత్ కమిటీ లకు, ఇఫ్తర్ విందులకు సహాయం, షాది ముబారక్ తదితర కార్యక్రమాలను దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్లిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవన్నీ విస్మరించి మైనారిటీ సోదరుల మనోభావాలను దెబ్బతీసే విదంగా ఉందని వారు అన్నారు. కావున ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు రూపంలో తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జాన్, జగదీష్, లల్లన్ పజల్, రమేష్, రాములు గౌడ్, సాయి గౌడ్, రవి, వీరేశ్, హరీష్, వంశీ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## కూకట్‌పల్లి నియోజకవర్గంలో హెూరోత్తిస్తున్న కాంగ్రెస్ ప్రచారం

### పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేస్తున్న నాయకులు
### సుడిగాలి పర్యటన చేసిన సునీత మహేందర్ రెడ్డి

కూకట్‌పల్లి, మే 10 (ప్రభాత ఉదయం) పార్లమెంటు ఎన్నికల ప్రచార ఘట్టానికి ఒక్కరోజే టైమ్ ఉండటంతో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని హెూరెత్తించింది. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేట, కెపిహెచ్బి డివిజన్లో పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ పాదయాత్రలు, రోడ్డు షోలతో శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. కార్యకర్తలను కలుస్తూ, కరపత్రాలను పంచుతూ, ఓట్లు అడుగుతూ, ఇంటింటికి తిరుగుతూ పెద్ద ఎత్తున ప్రచారం కొనసాగించారు. ప్రజల నుండి తనకు భారీ మద్దతు లభిస్తుందని లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో తన గెలుపు ఖాయమని సునీత పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి గానీ రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వాలు గాని పేద ప్రజలకు చేసి%శీ%ది ఏమీ లేదని మోయలేని విధంగా ధరలను పెంచి వారి నడ్డి విడిచిందని కూకట్ పల్లి పార్టీ ఇంచార్జ బండి రమేష్ విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్కాజ్గిరి సీటును ప్రజలందరి అభిమానంతో తిరిగి నిలబెట్టుకుంటామని రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు ఇందు ప్రాజెక్టులో మరియు విష్ణు విస్తారా అసోసియేషన్లతో సునీత, బండి రమేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు స్థానికంగా నెలకొన్న సమస్యలను వీరి దృష్టికి తీసుకురాగా ఎన్నికల అనంతరం వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుంది

### శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్‌లో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు
### కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి, మే 10 (ప్రభాత ఉదయం): శేరిలింగంపల్లి నియోజకవర్గ కూకట్ పల్లి డివిజన్ గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో దినబంధు కాలనీ నాయకులు దత్తులూరి అశోక్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులలో మల్లేష్, రవీందర్ చారి, నర్సింహ రావు, శ్రీనివాస్, రోహిత్, హరీష్ కుమార్, శివ దస్తగిరి,గోపాల్ రెడ్డి, మురలీధర్ రెడ్డి, మణికంఠ, మధు, చంద్రం, నవీన్, శేఖర్, ప్రవీణ్ సాయి, జానీ, ఆకాష్, అక్షయ్, అమర్, సోను, మోసయ్య, అశోక్,కిరణ్, శ్రీనివాస్ చారి, ఫక్రుద్దీన్, వీరభద్రం, రాకేష్, గణేష్, స్వరూప్, వాసు, నవీన్ కి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు. ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. అందుకు కార్యకర్తలు సిపాయిల్లా పనిచేలాని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, శివ, పరుశురాం, మోహన్ రావు, ఆవుల రాజు, విష్ణు, ఘట్టం సునీల్, దశరథ్, రఘు, విట్టల్ తదితరులు పాల్గొన్నారు


సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల ప్రసాద్

## అభివృద్ధి కోసం కాదు స్వార్థం కోసం పార్టీ మారారు: చేవెళ్ల ప్రసాద్

శంషాబాద్, మే 10( ప్రభాత ఉదయం) మధురా నగర్ కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మారడాన్ని టిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంషాబాద్ మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చేవెళ్ల ప్రసాద్. సింగిల్ విండో చైర్మన్ ముద్ద మల్లారెడ్డి తదితరులు మాట్లాడుతూ కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డి ఆయన అనుచరులు పార్టీ మారడానికి అభివృద్ధి పనులే కారణం అని పేర్కొనడాన్ని వారు తీవ్రంగా తీయబట్టారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో మధుర నగర్ కాలనీలో ఇప్పటికే దాదాపు నాలుగున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అయినప్పటికీ అభివృద్ధి పనుల కోసం పార్టీ మారినట్లు ఆయన పేర్కొనడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కేవలం తమ స్వార్థం కోసం అధికార పార్టీ నాయకుల వద్ద డబ్బులకు కక్కుర్తి పడి పార్టీ మారారని ఆరోపించారు. అభివృద్ధి చేయాలనే ఆత్రుత ఉంటే ఇదే పార్టీలో ఉండి నిధులు సాధించడానికి పోరాటం చేయాలని సూచించారు. నూతన భవన నిర్మాణదారుల వద్ద పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్న వీరు ప్రతిపక్షంలో ఉంటే తమ ఆటలు సాగవని అధికార పార్టీలోకి మారారని వారు విమర్శించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని దురదృష్టకరమని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు. విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట రాములు ముదిరాజ్. జెల్లపల్లి శ్రీనివాస్. శ్రీశైలం. బూడిద రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు ఎం.పిగా పోటీ చేయటం సరైంది కాదు

### గ్రేటర్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు మాయ బ్రహ్మ నరసింహ



సికింద్రాబాద్, మే10(ప్రభాత ఉదయం) సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావును ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆయన పార్టీ అధికాంలో కి వచ్చి మంత్రి అవుతాడనీ తద్వార సికింద్రాబాద్ అసెంబ్లీ ప్రాంతం అభివృద్ధి అవుతుందని నమ్మి ఓటు వేస్తే సంవత్సరం కాకముందే యం.పి స్థానానికి పోటీ చేయటం పద్దతి కాదని గ్రేటర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాయ బ్రహ్మ నరసింహ ఆరోపించారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ నరసింహ సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపిస్తే బి ఆర్ ఎస్ అధినేత కెసిఆర్ పద్మారావు ను టిఆర్ఎస్ బరిలో నింపటం సరియైనది కాదన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్లో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే గెలవలేదు ఇప్పుడు ఇలా గెలుస్తుందని ఆయన ప్రశ్నించారు. పద్మారావు పోటీ చేయటం ఇది నమ్మిన ప్రజలను మోసం చేయటం లాంటిదని.ప్రస్తుత ఎంపీగా పోటీ చేసి కేంద్రంలో ఏమి సాధిస్తారనే ప్రశ్నకు,పద్మారావు నియోజక ప్రజలకు సమాధానం చెప్పాలని .గతంలో టి.ఆర్. ఏస్ అధికారంలో ఉండి అత్యధిక ఎంపి స్థానాలు గెలుచుకుని కేంద్రం నుండి ఏమీ సాధించ లేదని.పైగా కేంద్ర బి. జె.పి ప్రభుత్వానికి అనేక విషయాల్లో వత్తాసు పలికారని.బి.జే.పి తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని,జి.ఎస్.టి పన్నుల విధానాన్ని,ఎన్.ఆర్.సి,ట్రిబుల్ తలాక్,రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను సమర్థించారని.అలాంటిది అన్ని అవకాశాలు గతంలో ఉన్నా ఏమీ చేయలేని టి.ఆర్ ఎస్ పార్టీ.ప్రస్తుతం ప్రతి పక్షంలో ఉండి ఒక్క ఎంపీ సీటును కూడా గెలువ లేని స్థితిలో ఉన్న టి.అర్.ఎస్.పార్టీ పద్మారావును ఎమ్మెల్యే సీటును నుండి ఎంపికి పోటి చేయించటం వెనకాల కె సి ఆర్ సొంత మతలబ్ ఉంది.అది ఏమిటంటే బి.జె.పి పార్టీ అభ్యర్థి,ప్రస్తుత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని గెలిపించే దొడ్డి దారి రాజకీయా ఎత్తుగడ ఇది.గతంలో కూడా కిషన్ రెడ్డి గెలిపించదానికి తలసాని శ్రీనివాస్ యాదవ్ కొడుకుని బలిపశువును చేసినట్లే,ఇప్పుడు పద్మారావుని కూడా బలిపశువును చేస్తున్నారు.కాబట్టి సికింద్రాబాద్ అసెంబ్లి నియోజక వర్గ ప్రజలకు విజ్ఞప్తి.టి.అర్.ఎస్,బి.జె.పి కలిసి ఆడుతున్న మోస పురిత నాటకానికి తగిన బుద్ధి చెప్పాలని,ఇందుకు కాంగ్రెస్ పార్టీ తరుపున సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి దానం నాగేందర్ ను భారీ మెజార్టితో గెలిపించాలని మయబ్రహ్మ నరసింహ అన్నారు.

## మైనార్టీలందరూ సెక్యులర్ పార్టీ కాంగ్రెస్‌కు ఓటు వేయాలి: మహమ్మద్ పసియుద్దీన్


ఇంటింటికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరుతున్న మహమ్మద్ పసియుద్దీన్

శంషాబాద్,మే 10(ప్రభాత ఉదయం) చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గడ్డం రంజిత్ రెడ్డి ని గెలిపించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ పసియుద్దిన్ సూచించారు. శుక్రవారం శంషాబాద్ మండలంలోని హామీదుల్లా నగర్ గ్రామంలో ముస్లిం మైనార్టీ వర్గాలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. దేశ భవిష్యత్తు కోసం జరుగుతున్న ఎన్నికల్లో సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్ ను గెలిపించాలని ఆయన కోరారు. రంజిత్ రెడ్డి విజయం సాధిస్తే ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే అవకాశం ఉన్నదని పసియోద్దీన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీక్ .మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే హవా

### మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి
### కోడిచెర్ల బిఆర్ఎస్ పార్టీ యువకులు కాంగ్రెస్ లోకి చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి

కొత్తూరు,మే10 (ప్రభాత ఉదయం):పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే హవా అని ప్రజల చూపు కాంగ్రెస్ వైపు ఉందని మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి నివాసంలో కొడిచెర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జనార్దన్ యాదవ్,రాజు గౌడ్,సాయి గౌడ్,నరసింహ గౌడ్,దయ్యాల నరసింహ,శ్రీశైలం యాదవ్,మోహన్ యాదవ్,శ్రీధర్, సత్తయ్య,నరసింహ,వెంకటయ్య,తదితరులకు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్లమెంట్ ఎన్నికల్లో వంశి చందర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కోడిచెర్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్ రెడ్డి,బాల్రెడ్డి,సిహెచ్ యాదయ్య,కృష్ణ,చందు రెడ్డి, నవీన్,శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన రాహుల్ గాజుల



రాహుల్ కు పార్టీ కండువా కప్పి స్వాగతిస్తున్న చేవెళ్ల ఎంపీ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శంషాబాద్, మే 10( ప్రభాత ఉదయం) టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కార్యదర్శి జిల్లా లింగాయత్ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు గాజుల రాహుల్ ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు .యువకులు. లింగాయత్ సమాజం మొత్తం కొండ విశ్వేశ్వర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని రాహుల్ పిలుపునిచ్చారు. విశ్వేశ్వర్ రెడ్డి విజయం కోసం ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తామని తెలిపారు.

## నాగర్ కర్నూల్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

### కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది
### బీఆర్ఎస్ ప్రజల్లో అపూర్వస్పందన
### ప్రజా సంక్షేమాన్ని అందించిన కేసీఆర్ గారి నాయకత్వానికి మద్దతు తెలపండి
### నాగర్‌కర్నూల్ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకే ఓటు వేయాలి


ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, చిత్రంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జి వేణుగోపాల్


ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 10(ప్రభాత ఉదయం)కాంగ్రెస్, బిజెపి పార్టీలు మోసపూరిత ప్రకటన చేస్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు చూస్తున్న చివరకు నాగర్ కర్నూల్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండా నేనని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం గద్వాల పట్టణ పరిధిలోని 16వ రెవెన్యూ కాలనీలో నిర్వహించిన బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అమలకు సాధ్యం కాని హామీలను ఇచ్చి, ప్రజలను మభ్య పెట్టి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని అన్నారు.అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను నేరవేర్చలేదని ఆరోపించారు. అబద్దాలను ప్రచారం చేస్తూ ఎంపీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ లు గెలుపొందాలని చూస్తున్నాయని, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని చెప్పారు. తెలంగాణ ప్రజలకు సంపూర్ణ సంక్షేమాని అందించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికే దక్కింది చెప్పారు. కాంగ్రెస్ పాలనలో కరువు తప్ప, అభివృద్ధి లేదని, రైతులను పట్టించుకున్నా పాపన పోలేదని వాపోయారు. ఐపీఎస్ ఆఫీసర్.. విజ్ఞానవంతుడు.. ఒక అధికారిగా ఎన్నో అద్భుతాలు సృష్టించిన వ్యక్తి నాగర్ కర్నూల్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని 1000 గురుకులాలను కేసీఆర్ ప్రారంభిస్తే.. వాటిని సమర్థవంతంగా నడిపిన మొనగాడు ఆర్ఎస్పీ కొనియాడారు. ఇలాంటి అభ్యర్థి నాగర్‌కర్నూల్‌కు మళ్లీ దొరకడు. ఆయన పార్లమెంట్‌లో అడుగు పెడితే మన నడిగడ్డ గౌరవం పెరుగుతుందన్నారు.ప్రజలు ప్రస్తుత పరిస్థితితులను గమనించి ఓటు వేయాలని కోరారు. తెలంగాణ ప్రజల పక్షాన నిలిచే బీఆర్ఎస్ కు మద్దతు తెలిపి కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రచారం లో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని, కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్ మురళి, దౌలు నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, మాజీ చైర్మన్ జి. వేణుగోపాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహబూబ్ భగీరథ వంశీ కురుమన్న, తెలుగు లక్ష్మణ్, వంట భాస్కర్, మధు, రజక శంకర్, సీతారాములు, రామాంజనేయులు ,దౌలన్న, తేజ, శ్రీను, గంట రమేష్ ,నర్సింహులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.